తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

బుధవారం 27 మే 2026

పేజీలు : 8



## మహిళల భద్రతపై అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన

### బాల్య వివాహాలు చేస్తే క్రిమినల్ కేసులు ఎంపీడీవో ఉమాదేవి, ఎస్సై గోపాలరావు హెచ్చరిక

**పెద్దవూర మే 26 జనంసాక్షి రిపోర్టర్ హరీష్ :**

యువతీ యువకులకు చట్టప్రకారం నిర్దేశించిన వయసు వచ్చేంతవరకు పెళ్లిళ్లు చేయవద్దని పెద్దవూర ఎంపీడీవో ఉమాదేవి స్థానిక ఎస్సై గోపాలరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లకు మహిళల భద్రత చట్టాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల రక్షణలో భాగంగా పోక్సో (ఖూఅూా) చట్టం బాల్య వివాహాల నిరోధక చట్టాలపై అంగన్‌వాడీ సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని వారు చెడు అలవాట్లకు వ్యసనాలకు బానిసలు కాకుండా సరైన మార్గంలో నడిపించేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**చట్టం ఏం చెబుతోంది**

వయోపరిమితి 18 సంవత్సరాలు నిండని అమ్మాయిలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరం క్రిమినల్ కేసులు బాల్య వివాహాలు జరిపిస్తే దానికి సహకరించిన తల్లిదండ్రులతో పాటు సంబంధితులందరిపై బాల్య వివాహాల నిరోధక చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుంది. తక్షణ సమాచారం గ్రామాల్లో బాల్య వివాహాలు లేదా మహిళలపై దాడుల వంటి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని కోరారు.పిల్లల భవిష్యత్తును బంగారు బాటగా మార్చడానికి తల్లిదండ్రులు తమ వంతు కృషి చేయాలి బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి

**అధికారుల పిలుపు**

ఈ అవగాహన కార్యక్రమంలో సీడీపీవో విజయలక్ష్మి, అంగన్ వాడీ సూపర్వైజర్లు, మరియు మండలం లోని అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.





## క్రీడాకారులను అభినందించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం కార్పొరేషన్ మే 26 (జనంసాక్షి)**

జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 23,24 తేదీల్లో నగరం లోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన అండర్ -11,13 జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ - 2026 సింగిల్స్, డబుల్స్ పోటీలలో ప్రతిభ చూపి 12వ యోనెక్స్- సన్‌రైజ్ తెలంగాణ రాష్ట్ర సీనియర్, సబ్-జూనియర్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్లకు అర్హత సాధించిన క్రీడాకారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఇటీవల రాష్ట్ర డీజీపీ నూతనంగా ప్రారంభించిన పోలీస్ స్పోర్ట్స్ కంప్లెక్స్ లో బ్యాడ్మింటన్ శిక్షణ పొందిన పోలీస్ సిబ్బంది పిల్లలుఇస్లావత్ కీర్తిష్, వి.నిశాంత్,ఎ.శ్రీ మేధాన్షా, (ఎ.మనోజ్,ఎ. రోహిత్ సీనియర్ విభాగం మరియు కోచ్ లు ) జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ లో ప్రతిభ చూపటం అభినందనీయమన్నారు.క్రీడలు యువత లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని అన్నారు. బ్యాడ్మింటన్ వంటి క్రీడలకు మరింత ప్రోత్సాహం అందించి క్రీడల్లో రాణిస్తున్న పోలీస్ స్పోర్ట్స్ కంప్లెక్స్ ను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## ఆఖరి గింజ వరకు రైతు ధాన్యం కొనాల్సిందే

వార్తా లోపలి పేజీలో



## తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన

**భువనగిరి, మే 26 (జనంసాక్షి)**

తెలంగాణ ఉద్యమ గాన కోకిలగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన బెల్లి లలితక్క స్మృతులను భావితరాలకు చాటిచెప్పే దిశగా భువనగిరి పట్టణంలో ఆమె విగ్రహ నిర్మాణానికి మంగళవారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. అమరవీరుల స్థూపం సమీపంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని విగ్రహ నిర్మాణ పనులను ప్రారంభించారు.కార్యక్రమానికి ముందు ఎమ్మెల్యే అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి తెలంగాణ అమరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం బెల్లి లలితక్క విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ కాలంలో బెల్లి లలితక్క తన గళంతో ప్రజల్లో ఉద్యమ చైతన్యాన్ని రగిలించారని పేర్కొన్నారు. ఆమె ఆలపించిన పాటలు తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి ఊపిరిగా నిలిచాయని అన్నారు. తెలంగాణ సాధనలో ఆమె చేసిన సేవలు, త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని, అలాంటి మహనీయురాలి సేవలను భావితరాలకు గుర్తుచేసే లక్ష్యంతో విగ్రహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.తెలంగాణ సంస్కృతి, ఉద్యమ స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన బెల్లి లలితక్క విగ్రహం భువనగిరిలో నిర్మితమవడం గర్వకారణమని స్థానిక ప్రజలు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి?రవికుమార్, వైస్ ఛైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల?వెంకటేశ్వర్లు, భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, కౌన్సిలర్లు, పట్టణ?మండల ప్రజాప్రతినిధులు, బెల్లి లలితక్క కుటుంబ సభ్యులు, విగ్రహ స్థాపక కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వంట చేస్తుండగా మంటలు ఎగిసిపడి పూరి గుడిసె దగ్ధం

**నేరేడుచర్ల(జనంసాక్షి)**

మండలంలో పులగం బండ తండా గ్రామ పంచాయతీ పరిధిలో ముసి ఒడ్డు తండాలో మంగళవారం సాయంత్రం పూరి గుడిసెలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముసి ఒడ్డు తండాకు చెందిన బానోత్ కామలి ఆమె భర్త కోట్య నివసిస్తున్నారు.సాయంత్రం వంట చేస్తుండగా గాలి వేగానికి మంటలు ఒక్కసారిగా వ్యాపించి గుడిసెకు అంటుకున్నాయి. వెంటనే స్థానికులు సహాయంతో మంటలు ఆర్పేందుకు ప్రయత్నం చేశారు భారీగా వీచిన గాలుల కారణంగా మంటలు అదుపులోకి రాకపోగా గుడిసె కాలిపోయింది. ఈ సంఘటనలో ప్రాణ నష్టం జరగలేదు,గుడిసెలో ఉన్న వంట సామాగ్రి,ఇంట్లో వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. బాధిత కుటుంబానికి ఆర్థిక నష్టం జరిగింది. ప్రభుత్వ అధికారులు స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.గ్రామ సర్పంచ్ బానోతు మంగమ్మ తక్షణ ఆర్థిక సాయం కింద 3000 రూపాయలు, 50 కిలోల బియ్యం అందజేశారు.



## వడ్ల కొనుగోళ్లపై బిజెపి అపోహలు సృష్టిస్తుంది

### రాజకీయ లబ్ధి కోసమే బిజెపి భరోసా యాత్ర

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**యాదాద్రి, కరస్పాండెంట్ మే 26 (జనం సాక్షి)**

వడ్ల కొనుగోళ్లపై బిజెపి అపోహలు సృష్టిస్తూ రైతుల్లో గందరగోళం నెలకొనేలా చేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ భరోసా యాత్ర నిర్వహిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోలు విషయంలో పూర్తి చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. గత రెండు పంటల సీజన్ల నుంచి కేంద్ర ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయకపోవడంతో మిల్లుల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోయాయని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కస్టమ్ మిల్లింగ్ రైస్ ఆర్డర్లు ఇవ్వకపోవడం వల్లే తెలంగాణలో ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, మిల్లర్లు, రైతులతో సమన్వయం చేస్తూ వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని,

మిగతా 2లో





## వరుస దొంగతనాల నిందుతులు అరెస్టు

**ఖమ్మం కార్పొరేషన్, మే 26 (జనంసాక్షి)**

వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందుతులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్టు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు.

మంగళవారం టేకులపల్లి వంతెన వద్ద ఎస్సై వి. రమేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీల్లో చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను అదుపులోకి తీసుకోని విచారించగా గత కొంతకాలం నుండి ఖమ్మంలో రెండు మోటార్ సైకిల్, రెండు ఆటోలు దొంగిలించినట్లు తెలిపారు. వీటి విలువ సుమారుగా 3,30,000 ఉంటుందని తెలిపారు. ఖమ్మం బైపాస్ రోడ్ లో సిపిఐ ఆఫీస్ వద్ద ఒక మోటార్ సైకిల్ ను రెండవది ఖమ్మం బాలాజీ నగర్ లో లిటిల్ స్టార్ హాస్పిటల్ వద్ద ఒక ఆటోను, మూడోది ఖమ్మం బ్రాహ్మణ బజార్లో ఒక ఇంటి ముందు ఉన్న పల్సర్ మోటార్ సైకిల్ ను, మరియు ఖమ్మం నెహ్రూ నగర్ లో ఓజొఖీ హాస్పిటల్ ముందు ఆగి ఉన్న ఒక ఆటోను దొంగిలించినావని నేరాన్ని అంగీకరించారని పేర్కొన్నారు.నిందితులు ఖమ్మం పెద్ద తండాకు చెందిన ఆటో డ్రైవర్లైన నునావత్ సాయికుమార్, బానోత్ సాయికుమార్, వియం బంజరకు చెందిన రేపల్లి శ్రీను ఏరాజు ఇతని పై గతంలో కూడా ఖమ్మం ఒకటవ టౌన్ పరిధిలో రెండు దొంగతనాలు చేశాడని తెలిసిందన్నారు. రెండు ఆటోలు, రెండు మోటార్ సైకిల్ ను స్వాధీనపరచు కొని వారిని అరెస్టు చేసి కోర్టు నందు హాజరు పరిచినట్లు తెలిపారు.



## రామసముద్రం చెరువులో రాళ్లు పోస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**కనగల్లు, మే 26 (జనంసాక్షి)**

రామసముద్రం చెరువులో తన స్వార్ధ ప్రయోజనాల కోసం మట్టి, ర ళ్లు వస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని చిన్న మాదారం ఉమ్మడి గ్రామపంచాయతీ ఆయకట్టు రైతులు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను కోరుతున్నారు. చిన్న మాదారం ఉమ్మడి గ్రామపంచాయతీ లో ఉన్న ఒక పెద్ద చెరువు దానిలోని నీటి నిల్వల సామర్థ్యంతో చెరువు కింద ఉన్న బోరుబావుల లో భూగర్భ జలాలు పెరిగి కొన్ని వందల ఎకరాల భూములు ఆయకట్టుగా మారడంతో రైతుల లు వరి పంటలు, ఇతర పంటలు పండించుకుంటున్నారు. ఆ చెరువులో కొంత పట్టా కలిగి ఉన్న సదరు రైతు ఇదే అదునుగా భావించి మరొకచోట ఉన్న తన పట్టా భూమిలో నుంచి రాళ్లగుట్టను తొలగిస్తూ అట్టి రాళ్లు మట్టి నీ ఎత్తి చెరువులో ఉన్న భూమిలో పోస్తున్నాడు. అతను పోసే మట్టి రాళ్లతో చెరువు విస్తీర్ణం లో ఒత్తిడి పెరిగి భవిష్యత్తులో చెరువు కట్ట తెగిపోయే ప్రమాదకరంగా మారుతుందని బోరు బావులలో భూగర్భ జలాలు తగ్గి బీడు భూములుగా ఉంటాయని ఇరుగంటిపల్లి, తంగెళ వారి గూడెం రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువులో మట్టి రాళ్లను పోస్తున్న వ్యక్తిని ఆయకట్టు రైతులు అడ్డుకోవాలి .. పిండి పాపిరెడ్డి ... రామసముద్రం చెరువులో మట్టిపోస్తున్న రైతు తన ప్రయత్నాలను ఆపాలని లేనిచో ముషంపల్లి, గొల్లగూడెం, జంగమయ్య గూడెం రైతులు కూడా తమ భూములు చెరువులో ఉన్నాయని వారు కూడా మట్టి పోయడానికి సిద్ధంగా ఉన్నారని వీరందరూ మట్టి రాళ్లను పోస్తే చివరికి చెరువు ప్రమాదకరంలో పడే అవకాశాలు ఉన్నాయని చిన్న మాదారం ఉమ్మడి గ్రామపంచాయతీ రైతులు ఐక్యతతో ముందుకు వచ్చి ఆ రైతు ప్రయత్నాలను అడ్డుకోవాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పిండి పాపిరెడ్డి కోరారు.




## ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన గానకోకిల బెల్లి లలితక్క

**యాదాద్రి, కరస్పాండెంట్ మే 26 (జనంసాక్షి)**

ప్రజలలో పాటలతో ఉద్యమ స్ఫూర్తిని నింపిన గానకోకిల బెల్లి లలితక్క అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి కూరగాయల మార్కెట్ యాడ్ సమీపంలో అమరవీరుల స్తూపం వద్ద బెల్లి లలితక్క విగ్రహ నిర్మాణానికి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో బెల్లి లలితక్క తన గానంతో ప్రజల్లో చైతన్యం నింపి ప్రత్యేక గుర్తింపు పొందారని, ఆమె పాటలు ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో పెంపొందించాయని, తెలంగాణ సాధనలో ఆమె చేసిన సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. భావితరాలకు ఆమె సేవలను గుర్తుచేసే విధంగా ఈ విగ్రహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ, మున్సిపల్ ఛైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ ఛైర్పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, కౌన్సిలర్లు, పట్టణ, మండల ప్రజాప్రతినిధులు, బెల్లి లలితక్క కుటుంబ సభ్యులు, విగ్రహ స్థాపక కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కుల, ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.




## బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం

**చింతపల్లి, మే 26(జనంసాక్షి)**

చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామ పంచాయతీ పరిధిలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని గ్రామ ప్రజలకు వివరించారు. బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై కలిగే దుష్పరిణామాలను తెలియజేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న బాల్య వివాహ నిరోధక చట్టాలపై అవగాహన కల్పించారు.అలాగే అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే హెల్ప్‌లైన్ నంబర్ల గురించి ప్రజలకు వివరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుగుణ, వార్డు సభ్యుడు సైదులు, అంగన్‌వాడీ టీచర్లు పారిజాత, యాదమ్మ, ప్రభావతి, ఆయాలు బక్కమ్మ, ఎల్లమ్మ, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రైతులకు బ్యాంకు అధికారులు డబ్బులు ఇవ్వాలి



**కనగల్లు మే 26 (జనంసాక్షి)**

బ్యాంకు అధికారులు ఎలాంటి షరతులు లేకుండా రైతులు తమ ఖాతాలో జమ అయిన డబ్బులను ఇవ్వాలని జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి డిమాండ్ చేశారు. బ్యాంకు అధికారులు రైతులను పెడుతున్న ఇబ్బందులపై జిల్లా లీడ్ బ్యాంక్ అధికారులను మంగళవారం కలిసి రైతుల సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా జగాల్ రెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పండించిన దాన్యం సకాలంలో కొనుగోలు లేక ఇప్పటికే రైతులు పుట్టాడు కష్టాలలో ఉన్నారని ముందస్తుగా కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలు జమ కాగా అట్టి డబ్బులను తీసుకుందామని రైతులు బ్యాంకుల దగ్గరికి వెళ్ళితే రోజుకు20 వేలు మాత్రమే ఇస్తామని షరతులు పెట్టడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను గ్రహించి వారికి ఎన్ని డబ్బు లు అవసరం ఉంటే అన్ని డబ్బులు ఇచ్చేలాజిల్లా కలెక్టర్, లీడ్ బ్యాంక్ అధికారులు బ్యాంకు మేనేజర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

## ఈద్గా వద్ద ఏర్పాట్లు పరిశీలన

### వెంకట్ రెడ్డి, సిఐ దేవరకొండ



**దేవరకొండ, మే 26( జనంసాక్షి)**

రాబోయే బక్రీద్ (ఈద్–ఉల్–అధా) పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ఈద్గా మైదానంలో,ఈద్గా పరిసరాలను, పార్కింగ్, ట్రాఫిక్ లపై ఏర్పాట్లను మంగళవారం స్థానిక సీఐ వెంకట్ రెడ్డి పరిశీలించారు. పెద్ద సంఖ్యలో ముస్లింలు పండుగ రోజున ఇక్కడికి వచ్చి సామూహిక ప్రార్థనలు చేయనుండగా వేసవి కాలం దృష్ట్యా తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండ చూడాలన్నారు. ప్రార్థనా స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని,ఏదైనా చిన్న సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు,అధికారులకు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మదర్స మిస్బా ఉల్ ఉలుమ్ అధ్యక్షులు హాఫేజ్ మొహమ్మద్ సాధిక్ హుస్సేన్ , ఈద్గా కమిటీ సెక్రటరీ ఇలియాస్ పటేల్, స్థానిక వార్డు సభ్యులు ఎస్ కె నవీద్, సభ్యులు సయ్యద్ దస్తగిర్, ఖాజా మైనొద్దీన్, మహ్మద్ అఫ్రోజ్,మహ్మద్ ఖైసర్, యండి షఫీ ఉల్లా తదితరులు పాల్గొన్నారు.



## బూరుగడ్డ దేవాలయానికి నాగపడిగ బహుకరణ

**హుజూర్ నగర్ రూరల్, మే 26 (జనంసాక్షి):**

మండల పరిధిలో గల బూరుగడ్డ గ్రామంలో శ్రీ ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం దక్షిణ భారతదేశంలోనే రెండవ అతిపెద్ద శ్రీ అనంత పద్మనాభ స్వామి 24 అడుగుల ఏకశిల విగ్రహానికి మంగళవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన రాయపూడి ఉమా శేఖర్, భవాని దంపతులు ఇత్తడి ఏడు శిరస్సుల నాగ పడిగ, ఏరువాకుల గోత్రికులు సుమారు వాటి విలువ 96 వేల రూపాయలతో సంయుక్తంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ చైర్మన్ యరగాని బిక్షంగౌడ్, ధర్మకర్తలు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ గౌడ్, గడ్డం శ్రీనివాస రెడ్డి, యరగాని రమేష్, యరగాని ఉపేందర్ గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## లీగల్ ఎయిడ్ కౌన్సిల్ గా ఉయ్యాల నర్సయ్య నియామకం



**కోదాడ,( జనంసాక్షి):**

కోదాడ బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షుడు సీనియర్ న్యాయవాది ఉయ్యాల నరసయ్య ఉచిత న్యాయ సహాయ సలహాదారుగా, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కోదాడ జూనియర్ ప్రిన్సిపల్ జడ్జి కోర్టుకు నియమిస్తూ ఉత్తర్వులు వెలువడినాయి.సమాజంలోని నిరుపేదలు, బలహీన వర్గాల వారికి ఉచిత న్యాయ సహాయం అందించడం, కోర్టు కేసుల్లో సరైన న్యాయ సలహాలు ఇవ్వడం మరియు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్ ద్వారాబాధితులకు అండగా నిలవడం ఈ పదవి యొక్క ముఖ్య ఉద్దేశం. ఉయ్యాల నర్సయ్య కోదాడ ప్రాంతంలో సీనియర్ న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. న్యాయవాదుల హక్కుల కోసం, స్థానిక కోర్టుల అభివృద్ధి కోసం ఆయన చురుగ్గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానులే అనే రాజ్యాంగ ఆశయానికి అనుగుణంగా, కోర్టు ఖర్చులు భరించలేని నిరుపేదలకు ఉచితంగా నాణ్యమైన న్యాయ సేవలు చేరవేయడం జరుగుతుందని తెలిపారు.

## భువనగిరి అభివృద్ధికి మరో అడుగు

### నల్గొండ చౌరస్తా-హైదరాబాద్ చౌరస్తా రోడ్డు విస్తరణకు శ్రీకారం

**భువనగిరి, మే26 (జనంసాక్షి)**

భువనగిరి పట్టణ అభివృద్ధిలో కీలకమైన నల్గొండ చౌరస్తా నుంచి హైదరాబాద్ చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ పనులను భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా ఈ విస్తరణ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భువనగిరిని ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడంతో పాటు ట్రాఫిక్ రద్దీ తగ్గించే దిశగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ, మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి, రవికుమార్, వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల, వెంకటేశ్వర్లు, భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# గవర్నర్ ను కలిసిన వెలుగుమట్ల బాధితులు



**ఖమ్మం కార్పొరేషన్, మే 26 (జనంసాక్షి)**
భూదాన భూమిలో నివాసం ఉంటున్న పేదల ఇళ్లను కూల్చి వారిని రోడ్డున పడవేసిన సంగతి ఈ ప్రపంచానికి తెలిసినదే ఆ విషాదకరమైన ఘటన చూసి డాక్టర్ విశారదన్ మహారాజ్ మరియు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నా అమర నిరాహారదీక్షల అనంతరం 311 మందికి అదే వెలుగుమట్లలో ఇళ్ల పట్టాలు ఇవ్వటం జరిగినది . ఇంకా 500 మందికి ఇల్లు ఇవ్వకుండా రకరకాల కారణాల చేత వారిని మోసం చేసింది . అందుకు విశారదన్ మహారాజ్ మరియు కవిత ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్ ని కలిసి వెలుగుమట్ల అంశాన్ని వివరంగా తెలియపరచడం జరిగిందిగ . గవర్నర్ కూడా అదే స్థాయిలో న్యాయం చేస్తామని బాధితులకు హామీ ఇవ్వడం జరిగినది .. ఇదివరకే జస్టిస్ చంద్రకుమార్ మరియు బాధితులు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి తమ బాధను వేల్లపుచ్చుకున్నారు . శ్రీనివాస్ రెడ్డి తక్షణమే అందరికీ అదే స్థలంలో ఇల్లు నిర్మిస్తా అని మాటిచ్చారు కానీ ఇంతవరకు ఏమి చేయలేదు . ఈ సందర్భంగా విశారదన్ మారాజు మాట్లాడుతూ గవర్నర్ మీద మాకు పూర్తిగా నమ్మకం ఉందని బాధితులకు న్యాయం చేస్తారని అన్నారు . ప్రభుత్వం ఇంకా మొండి వైఖరిగా వెళితే అత్యంత భయంకరమైన ఉద్యమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.



## ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోంది

### ఎస్ హెచ్ జి భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన సర్పంచ్ మాళోత్ రాధాకృష్ణ

**పెనుబల్లి మే 26( జనంసాక్షి)**
పెనుబల్లి మండలం గంగదేవి పాడు గ్రామ పంచాయతీలో సోమవారం సర్పంచ్ మాలోత్ రాధాకృష్ణ మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాలను పురస్కరించుకుని, స్వయం సహాయక బృందాల ( ఎస్ హెచ్ జి ) గ్రామ సంఘ మహిళా సంఘ భవన నిర్మాణానికి శంఖుస్థాపన జరిగింది?ఈ సందర్భంగా సర్పంచ్ మాళోత్ రాధాకృష్ణ మాట్లాడుతూ, మహిళా సాధికారత, స్వయం సహాయక బృందాల బలోపేతం, మహిళల సమగ్ర సామాజిక ఆర్థికాభివృద్ధి పట్ల ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని తెలిపారు . గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఆర్థికంగా ఎదగడానికి వారి సమావేశాలు నిర్వహించుకోవడానికి ఈ నూతన భవనం ఎంతగానో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్బంగా ఎంఎల్ఏ రాగమయి దయానంద్ కి కృతజ్ఞతలు తెలిపారు.
?ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ జేఈ రమేష్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు , కనగాల సాంభశివరావు. కనగాల సురేష్ ,మూడ్ సోమ్లా . తేజావత్ మంజి .ఇస్లావత్ రాములు. మాలోతు హతీరాం ,వార్డ్ మెంబర్లు,స్థానిక మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు, అంగన్వాడీ టీచర్స్, ఏ ఎన్ ఎం లు,ఆశ వర్కర్లు గ్రామస్తులు సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలికల భవిష్యత్తు కోసం సమాజం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది

### రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి

**యాదాద్రి, కరస్పాండెంట్ మే 26 (జనంసాక్షి)**
బాలికల భవిష్యత్తు కోసం సమాజం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి అన్నారు. మంగళవారం మహిళా, శిశు, వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు."బాల్య వివాహాల అవగాహన కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా లో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార రథాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వెంకా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో బాలికల హక్కులను పరిరక్షించడం, బాల్య వివాహాలను అరికట్టడం మరియు బాలికలకు విద్యను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని, ప్రచార రథం ద్వారా గ్రామాలలో, సంస్కృతిక కళా బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను అరికట్టడంలో భాగస్వాములు కావాలని, అనుమానాస్పద ఘటనలు కనిపిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి సమాచారం ఇవ్వాలని, సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జిల్లా సంక్షేమ సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు, జిల్లా వైద్యాధికారి మనోహర్ జిల్లా పౌర సంబంధాల అధికారి అరుంధతి, సివిల్ సప్లై అధికారి రోజా రాణి, సిడిపిఓ శైలజ, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది, సాంస్కృతిక కళా సారధి బృందం సభ్యులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.







## పంట పొలాల్లో మంటలు పెట్టొద్దు

### వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు

**పినపాక, మే 26(జనంసాక్షి):**
పంట పొలాల్లో మంటలు పెట్టడం వల్ల నష్టాలతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని పినపాక మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. పొలాల్లో వ్యర్థాలను కాల్చడం వల్ల భూమి సారం కోల్పోవడంతో పాటు పంటకు మేలుచేసే ప్రయోజనకరమైన కీటకాలు మృతి చెందుతాయని తెలిపారు.వాడుక భాషలో ఎరగడ గా పిలిచే ఈ ప్రక్రియ వల్ల గాలి కలుషితం అవడంతో పాటు ఆస్తమా వంటి శ్వాసకోశ వ్యాధులు వస్తాయని తెలిపారు. భూసారం తగ్గి పోషక విలువలు కోల్పోవడం వల్ల రైతులకు రసాయనిక ఎరువుల వినియోగం అధికమవుతుందని తద్వారా సాగు వ్యయం పెరిగి రైతులు నష్టపోతారని అన్నారు. పొలాల్లో వ్యర్థాలను కాల్చడం వల్ల మంటలు పక్కనే ఉన్న పొలాలకు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నదన్నారు. వ్యర్థాలను భూమిలో కలియ దున్నడం వలన అవి ఎరువుగా మారి భూమిని సారవంతంగా మారుస్తాయని తెలియజేశారు. కానిపక్షంలో వ్యర్థాలను గొయ్యి తవ్వి అందులో వేస్తే అవి కొన్ని రోజులకు ఎరువుగా మారతాయని, బయో వ్యర్థాలను బయోగ్యాస్ తయారీలో కూడా ఉపయోగించవచ్చునని తెలిపారు.అలాగే తొలకరి వర్షాలు కురిసే సమయంలో జీలుగ,పిల్లిపిసర వంటి పంటలను సాగుచేసి పచ్చిరొట్ట ఎరువులుగా భూమిలో కలియ దున్నడం వల్ల భూమిలో నత్రజని శాతం పెరిగి మామూలు కంటే అధిక దిగుబడి వస్తుందని అన్నారు. కావున రైతులందరూ పొలాల్లోని వ్యర్థాలను కాల్చడం మాని పచ్చి రొట్ట ఎరువులు సాగు చేయడం ద్వారా భూసారాన్ని పెంచేందుకు ప్రయత్నించాలని విజ్ఞప్తి చేశారు.

### ఇంధన ధరలు పెరుగుదలతో పేద మధ్య తరగతి

## ప్రజల జీవనం పై పెను భారం

### ఎంఏ ఇక్బాల్ సిపిఎం జిల్లా నాయకులు



**ఆలేరు మే 26 జనంసాక్షి**
కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దిక్కుమాలిన విదేశాంగ విధానం వల్ల యుద్ధం వల్ల ముడి చమురు ధరల పెరుగుదల ప్రభావం భారతదేశంపై విపరీతంగా ఉందని డీజిల్ పెట్రోల్ రేట్లు దశలవారీగా పెంచుకుంటూ పోవడం వలన దీని ప్రభావం వల్ల నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి దేశంలోని పేద మధ్యతరగతి ప్రజలకు పెను భారంగా మారిందని ఆయన అన్నారు అంతేకాకుండా దేశ చరిత్రలో రూపాయి విలువ అత్యంత కిందికి దిగజారిపోయిందని దీనివల్ల దేశంలో విపరీతమైన నిరుద్యోగం పెరిగిందని యువత ఆగ్రహంతో బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాద పోకడలకు సామంతునిగా వ్యవహరిస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ట్రమ్ బెదింపులకు భయపడి రస్య అతి చౌక ధరలకు ముడి చమురు ఇస్తామని చెప్పినప్పటికీ రష్యా నుండి ఎలాంటి ఉత్పత్తులను కొనవద్దని ట్రంప్ బెదిరింపులకు భయపడ్డ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధిక ధరల భారాలను దేశ ప్రజలపై వేస్తుందని అన్నారు అమెరికా కను సన్నలలో నడిచే ఆదానీ అంబానీ వ్యాపారాల మనుగడ కోసం ఆదాని అంబానీల కంపెనీల లాభాల కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం ట్రంప్ బెదిరింపులకు భయపడుతుందని కొంతమంది కార్పొరేట్ శక్తుల లబ్ధికోసం కోట్లాదిమంది దేశ ప్రజల ప్రయోజనాలను సామ్రాజ్యవాదులకు తాకట్టు పెడుతుందని అన్నారు వెంటనే పెట్రోల్ డీజిల్ పై ఉన్న సుంకాలను తగ్గించి డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని అలా కాకుండా ఎన్నికల ముందు ధరల ఊసు ఎత్తకుండా ఎన్నికల తర్వాత ప్రజల నడ్డి విరిస్తే భవిష్యత్తులో దేశ ప్రజలు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## వి ఈవో కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలి

### ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి:యామాల గోపాలరావు సిపిఐ మండల కార్యదర్శి

**వైరా జనంసాక్షి**
మే 26న రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకు అనుకూలం గా వేలాదిమంది కార్మికులు కనీస వేతనం అందక అనేక ఇబ్బందులు కు గురి అవుతున్నారు వారి కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచి ప్రభుత్వం వెంటనే వివో ల కార్మికులను ఆదుకోవాలని సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు డిమాండ్ చేసినారు వైరాలో గత ఐదు రోజుల నుండి వివో లు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం వారి సమస్యల పరిష్కరించడంలో చిత్తశుద్ధి చూపించటం లేదని తీవ్రమైన ఎండలలో 50 డిగ్రీలు చూపిస్తున్న వారు టెంట్ల వద్ద నుండి లేవకుండా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే ఉన్నారని వారు అన్నారు ఎన్నికల హామీలలో ప్రభుత్వం సంఘటిత అసంకటి వీఇవో గ్రామపంచాయతీ వర్కర్లను రెగ్యులర్ చేస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు కన్నెత్తి వారి వైపు చూడకుండా ఉండటం సరైనది కాదని అన్నారు విఇఓ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారి డిమాండ్ చేసినారు ఈ



కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి మూటకొండ ఏఐటిసి మండల కార్యదర్శి గారపాటి అశోక్ కొండా రామకృష్ణ తదితరులు పాల్గొని దీక్షలకు సంఘీభావం తెలిపినారు

# వరి కోత తర్వాత మిగిలిన గడ్డిని కాల్చడం వల్ల కలిగే నష్టాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు



**కల్లూరు మే 26(జనంసాక్షి)** వరి కోత అనంతరం పొలాల్లో మిగిలిపోయే వరి గడ్డిని చాలామంది రైతులు తగలబెట్టడం వలన పర్యావరణం, మట్టిసారం, ఆరోగ్యంపై తీవ్రమైన నష్టాలు కలుగుతాయి అని మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ మాదాబత్తుల రూప తెలిపారు.వరి గడ్డిని కాల్చడం వల్ల కలిగే నష్టాలు నష్టాల గురించి వివరించారు.పంట అవశేషాలను కాల్చడం వలన.గాలి కాలుష్యం పెరుగుతుంది.గడ్డి కాల్చడం వల్ల హానికరమైన పొగ, వాయువులు వాతావరణంలో కలసి గాలి కాలుష్యాన్ని పెంచుతాయి.మానవ ఆరోగ్య సమస్యలు వస్తాయి.పొగ వల్ల శ్వాసకోశ సమస్యలు, దగ్గు, కంటి మంట, అలర్జీలు వంటి ఇబ్బందులు కలుగుతాయి అని పేర్కొన్నారు.మట్టిలో ఉండే సూక్ష్మజీవులు, పోషకాలు నశించి భూమి సారవంతత తగ్గిపోతుంది.

**పర్యావరణానికి హాని కలుగుతుంది**

ఉపయోగకరమైన పురుగులు, పక్షులు చిన్న జీవులు నశిస్తాయి అని వెల్లడించారు.అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయి,మంటలు నియంత్రణ తప్పి పక్క పొలాలు, చెట్లు, ఇళ్లు దగ్ధమయ్యే ప్రమాదం ఉంటుందన్నారు.వాతావరణ మార్పులకు కారణం అవుతుంది.కార్బన్ డయాక్సైడ్ వంటి గ్రీన్‌హౌస్ వాయువులు విడుదలై గ్లోబల్ వార్మింగ్ పెరుగుతుందిఅని తెలిపారు.

**వరి గడ్డిని కాల్చకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

**వరి గడ్డిని మట్టిలో కలపాలి**

గడ్డిని ట్రాక్టర్ లేదా యంత్రాల సహాయంతో మట్టిలో కలపడం ద్వారా సహజ ఎరువుగా ఉపయోగపడుతుంది.వరి గడ్డి పశువులకు మంచి మేతగా ఉపయోగపడుతుంది.

సేంద్రియ ఎరువుల తయారీలో ఉపయోగించాలి, కంపోస్ట్ తయారీకి వరి గడ్డిని ఉపయోగించవచ్చు..వ్యవసాయ యంత్రాలను వినియోగించాలి, రోటావేటర్ వంటి యంత్రాలతో గడ్డిని నిర్వహించాలి.గడ్డి కాల్చడం వల్ల కలిగే నష్టాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. వరి గడ్డిని కాల్చడం తాత్కాలికంగా సులభంగా అనిపించినా దీని వల్ల దీర్ఘకాలంలో భూమి, పర్యావరణం , ఆరోగ్యానికి నష్టం కలుగుతుంది. అందువల్ల రైతులు పర్యావరణ హిత పద్ధతులను అనుసరించి వరి గడ్డిని సద్వినియోగం చేసుకోవాలిఅని అగ్రికల్చరల్ ఆఫీసర్ మాదాబత్తుల రూప రైతులకు సూచించారు.



# ఐకేపీ వీవోఏల నిరవధిక సమ్మె

## కనీస వేతనం 26000 చెల్లించాలి

**అన్నపురెడ్డిపల్లి, మే 25 (జనంసాక్షి)**

ఐకెపీ వీఓఏలకు కనీస వేతనాన్ని 26వేలు చెల్లించాలంటూ డిమాండ్ చేస్తూ నిరవదిక సమ్మెను చేపట్టారు. సోమవారం అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో.ఐకెపీ వీఓఏలు నిరవదిక సమ్మెను చేపట్టారు. వీఓఏలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, హెచ్ఆర్ పాలసీ వర్తింప చేయాలని, అర్హులైన వారికి పదోన్నత కల్పించాలని, అందరికి సాధారణ, ఆరోగ్యభీమ 20 లక్షలు కల్పించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం తెచ్చిన 58 జీఓను సవరించి పనిభారం తగ్గించాలని డిమాండ్ చేసారు. మండలం లోని వివిధ గ్రామ పంచాయతీల్లో ఉన్న వివోల సభ్యులు, ఇతర సిబ్బంది ఆందోళన చేపట్టారు. ఐకేపీ జాయింట్ యాక్షన్ కమిటి అధ్యక్షుడు టి.సుజ, ఉపాధ్యక్షులు బి. కమల కుమారి, కార్యదర్శి జె. సత్యనారాయణ, ఉప కార్యదర్శి పి.నాగేశ్వరరావు, కోశాధికారి టి. కళ్యాణి, ఉప కార్యదర్శి ఆ ఎస్ కే, ఆలంబి, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు విధులు సంపూర్ణ బహిష్కరణ

## న్యాయవాది దారుణ హత్యపై బార్ అసోసియేషన్ తీవ్ర నిరసన



**భద్రాచలం మే 25 (జనంసాక్షి)**

హైదరాబాద్‌లో న్యాయవాది ఖాజా మోయిన్‌ఉద్దీన్ పై జరిగిన దారుణ హత్యను ఖండిస్తూ భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కోర్టు విధుల సంపూర్ణ బహిష్కరణ, నిరసన కార్యక్రమం నిర్వహించారు. బార్ అసోసియేషన్ పిలుపు మేరకు భద్రాచలం కోర్టు పరిధిలోని సీనియర్, జూనియర్ న్యాయవాదులందరూ ఉదయం నుంచే స్వచ్ఛందంగా విధులకు దూరంగా ఉండి, ఈ నిరసనలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం న్యాయవాదులంతా కోర్టు ప్రాంగణంలో సమావేశమై, అమరజీవి ఖాజా మోయిన్‌ఉద్దీన్ కి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి మాట్లాడుతూ... ఖాజా మోయిన్‌ఉద్దీన్ పై జరిగిన దారుణ హత్య యావత్ న్యాయవ్యవస్థకే తీరని లోటని, ఈ అమానుష ఘటనను బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడేందుకు, బాధితులకు న్యాయం చేకూర్చేందుకు నిరంతరం శ్రమించే న్యాయవాదులపై ఇలాంటి పగటిపూట దాడులు జరగడం అత్యంత విచారకరమని, ఇది యావత్ సమాజ రక్షణకే ఒక పెద్ద సవాల్ అని ఆందోళన వ్యక్తం చేశారు.

సభలో వ్యక్తమైన తీవ్ర ఆందోళన ప్రకారం దేశంలో, రాష్ట్రంలో రోజురోజుకూ న్యాయవాదులపై దాడులు, బెదిరింపులు హద్దుమీరిపోతున్నాయని, వీటికి అడ్డుకట్ట వేయకపోతే న్యాయాన్ని రక్షించేవారే కరువవుతారని న్యాయవాద లోకం హెచ్చరించింది. న్యాయవాదులకు వృత్తిగత రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, తక్షణమే అసెంబ్లీలో కఠినమైన న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టి చట్టరూపం తీసుకురావాలని బార్ అసోసియేషన్ గట్టిగా డిమాండ్ చేసింది. లేనిపక్షంలో యావత్ రాష్ట్ర న్యాయవాద లోకం ఏకమై విస్తృత స్థాయి పోరాటానికి వెనకాడబోమని స్పష్టీకరించింది, అదేవిధంగా ఈ హత్యకి కారకులైనటువంటి నేరస్తులను త్వరిత గతిన పట్టుకొని ఫాస్ట్ ట్రాక్కోడ్ ద్వారా విచారణ జరిపించి నేరస్తులకు ఉరి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ తాతా లలిత, సీనియర్ న్యాయవాదులు పేరాల వెంకటేశ్వర్లు, బండారు అరుణ్ చంద్, అవులూరి సత్యనారాయణ, భజన సతీష్, ఎంవి రమ, సాధన పల్లి సతీష్, పాయం రవివర్మ, ఎస్.మల్లేష్, దాట్ల సంధ్య, బి రామకృష్ణ, వి రవితేజ, సౌజన్య, చందన, కొత్తపల్లి రాంబాబు, ఎం శ్రీనివాస్, అరవింద్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం రైల్వే స్టేషన్లో మృతదేహం గుర్తింపు

**ఎర్రుపాలెం, మే 26 (జనంసాక్షి):**



ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ ప్రయాణికులు వెయిటింగ్ హాల్ వద్ద మృతి చెందిన రైల్వే పోలీసులు గుర్తించి తెలిపిన వివరాలు ప్రకారం సాయంత్రం 15-45 సమయము కంటే ముందు ఎర్రుపాలెం ప్లాట్ ఫామ్ 2 లో గల వెయిటింగ్ హాలుయందు రోజు రైలు బండిలో బిక్షాటన చేయు లగడపాటి సీతయ్య బ/నీ గోపయ్య వయసు 65 సంవత్సరాలు ఖీ/నీ జొన్నలగడ్డ గ్రామం నందిగాం మండలం ఎన్టీఆర్ జిల్లా అనారోగ్యం బాగాలేక సహజ మరణం చెందగా ఖమ్మం రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఏ.సత్యనారాయణ రెడ్డి కేసు రిజిస్టర్ చేయగా మధిర రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎస్ వేణుగోపాల్ రెడ్డి దర్యాప్తు చేసి మధిర హాస్పిటల్ కు తెలియపరచగలరని తెలిపారు.

# డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ శ్రీజ

**ఎర్రుపాలెం, 26 (జనంసాక్షి ):**



మండలంలోని వెంకటాపురం గ్రామంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ధనసరి అనసూయ సీతక్క పలు అభివృద్ధి పనుల నిమిత్తం పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ పలువురు అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. కార్యక్రమాల ఏర్పాట్లను డి ఆర్ డి ఏ పి డి కె. శ్రీరామ్, డీపీవో రాంబాబు, డి యల్ పి ఓ విజయకుమారి, వైరా ఏసీపీ సారంగపాణి, డీఆర్‌డీఏ ఏపిడీ ఆర్. జయశ్రీ, సీఐ మధులు తదితర అధికారులతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా సభా ప్రాంగణం, ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు జరగనున్న ప్రదేశాలను అధికారులు పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. డిప్యూటీ సీఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మధిర ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి,డిఈ శ్రీనివాసరావు, ఎస్సై రమేష్ కుమార్, ఎంపీడీఓ ఎం. శ్రీనివాసరావు, ఏపీఎం హరినారాయణ, ఎంపీవో శ్రీలక్ష్మి,సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి,శీలం శ్రీనివాసరెడ్డి,అనుమోలు కృష్ణారావు,మాజీ సొసైటీ చైర్మన్ బొగ్గుల శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబురావు, కర్నాటి సుధాకర్ రెడ్డి, రాజీవ్ గాంధీ, దేవరకొండ శ్రీను,జాన్ బాషా, వేముల వెంకటేశ్వరావు తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ ఫామ్ ల్యాండ్ వెంచర్ లో ఎక్సైజ్ అధికారుల పరిశీలన



**చింతపల్లి, మే 26(జనంసాక్షి)**

చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలో హెచ్ఎండీఏ పరిధిలో కొనసాగుతున్న త్రిబుల్ ఆర్ ఫామ్ ల్యాండ్ వెంచర్”పై మంగళవారం నాంపల్లి ఎక్సైజ్ శాఖ అధికారులు పరిశీలన నిర్వహించారు. సర్వే నెంబర్ 527లో ఎలాంటి అనుమతులు లేకుండా తాడి చెట్లను తొలగించి తగులబెట్టిన ఘటనపై నాంపల్లి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ షరీఫ్ తమ బృందంతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు.స్థానికుల సమాచారం మేరకు, హెచ్ఎండీఏ అనుమతులు లేకుండా, గ్రామపంచాయతీ, ఎంపీడీవో కార్యాలయాల నుంచి ఎలాంటి పర్మిషన్లు పొందకుండా త్రిబుల్ ఆర్ వెంచర్” పేరిట ఫామ్ ల్యాండ్ ప్లాట్లను విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రంగురంగుల బ్రోచర్లతో ఆకర్షణీయ ప్రచారం నిర్వహిస్తూ, భూములకు ఇష్టానుసారంగా ధరలు నిర్ణయించి విక్రయాలు చేపడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.అలాగే సర్వే నెంబర్ 527లో రోడ్ల నిర్మాణ పనులు కూడా అనుమతులు లేకుండానే చేపట్టినట్లు అధికారులు గుర్తించారు. వెంచర్ కోసం తాడి చెట్లను అక్రమంగా నరికి తగులబెట్టడాన్ని ఎక్సైజ్ అధికారులు తీవ్రంగా పరిగణించారు. ఈ విషయంపై సంబంధిత వెంచర్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నాంపల్లి ఎక్సైజ్ సన్‌ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్టీఐ దరఖాస్తుదారుడు ఆరెకంటి మురళి పాల్గొన్నారు. గ్రామంలో జరుగుతున్న అక్రమ భూ వ్యాపారాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు...



# బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

బూర్గంపహాడ్ మే 26 (జనంసాక్షి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన బూర్గంపహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలో నాలుగో అంగన్వాడి కేంద్రంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ సక్కుబాయి హాజరై ఆమె మాట్లాడుతూ చిన్న వయసులో వివాహం జరిగితే కలిగే నష్టాల గురించి కిశోర బాలికలకు తెలియజేశారు. 18 సంవత్సరాల నిండిన తర్వాతే వివాహం జరగాలని అంతకు ముందు జరిగితే పుట్టబోయే బిడ్డలు అనారోగ్యంతో పుడతారని, రక్తహీనతతో బాధపడతారని తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతే ఆడపిల్లలు వివాహం చేసుకోవాలని, మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని, పోషణా ప్రతిజ్ఞ చేయించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 నెంబర్ కి కాల్ చేసి తెలియపరచాలని అన్నారు. మరి ఏ ఇతర సమస్యలు ఉన్నా బాలబాలికలకుగాని ఈ నెంబర్ ని తెలియపరచవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎల్ పద్మ, సుబ్బరత్నం, యుక్త వయసు బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులను సన్మానించిన ఎంపీడీవో

**వలిగొండ, మే 25 (జనంసాక్షి)**



మండలంలోని పులిగిల్ల గ్రామాన్ని సందర్శించి ఎంఐ ట్యాంక్ పనులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 85 మంది ఉపాధి హామీ కూలీలు పాల్గొని ఎంఐ ట్యాంక్ అభివృద్ధి పనులను నిర్వహించడం జరిగింది. పనుల ద్వారా వెలువడిన మట్టిని రైతులకు పంపిణీ చేయడంజరుగుతుండగా, రైతులు కూడా ఈ కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనుల్లో ఎక్కువ సంఖ్యలో కూలీలు పాల్గొనే విధంగా అవగాహన కల్పించడం జరిగింది. కూలీలకు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడ్డాయి. పనిస్థలంలో టెంట్, పరిశుభ్రమైన తాగునీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగింది. కూలీలను అడిగి తెలుసుకోగా, గ్రామపంచాయతీ ద్వారా తగిన సౌకర్యాలు కల్పిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు కూడా పాల్గొనగా వారిని ఎంపీడీవో ప్రత్యేకంగా సన్మానించి ప్రోత్సహించడం జరిగింది. వికలాంగులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా కూలీలకు వాటర్ బాటిల్స్ , బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. కూలీలు సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో కూడా ఉపాధి హామీ పనులకు క్రమం తప్పకుండా అధిక సంఖ్యలో హాజరవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి. జలందర్ రెడ్డి , గ్రామపంచాయతీ సెక్రటరీ సైదులు, టీఏ, ఎఫ్ఏ, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆఖరి గింజ వరకు రైతు ధాన్యం కొనాల్సిందే

**ప్రభుత్వంపై బీజేపీ ఫైర్- వడపర్తిలో బీజేపీ మీడియా సమావేశం , ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**



భువనగిరి, మే26 (జనంసాక్షి) : యాదాద్రి భువనగిరి జిల్లా వడపర్తిలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ధాన్యం, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు వంటి పంటల కొనుగోళ్లు పూర్తిగా జరగలేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం 80 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉందని, కనీసం 25 శాతం కొనుగోళ్లు కూడా పూర్తికాలేదని ఆయన అన్నారు. కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, దళారుల చేతిలో మోసపోతున్న పరిస్థితి నెలకొందని ఏలేటి పేర్కొన్నారు. కావాలనే మూడు వారాలపాటు కొనుగోళ్లను ఆలస్యం చేయడం వల్ల వర్షాలకు ధాన్యం తడిసి పాడైపోయే పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. "ఈ సమస్యలకు ప్రకృతిని కారణంగా చూపి ప్రభుత్వం తప్పించుకోవడం సరికాదు. రైతుల ప్రతి గింజను కొనుగోలు చేసే వరకు బీజేపీ పోరాటం ఆపదు" అని ఆయన స్పష్టం చేశారు. రైతుల పక్షాన బీజేపీ పూర్తి భరోసా ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోదాం నగేష్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు కాటేపల్లి వెంకటరమణారెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, సూర్యనారాయణతో పాటు కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వ లక్ష్మీనర్సయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్య గౌడ్, పార్టీ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.





## పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తక్షణమే తగ్గించాలి

### సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన

**బూర్గంపహాడ్ మే 26 (జనంసాక్షి)**

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని మండల పరిధిలోని సారపాక ప్రధాన సెంటర్లో సీపీఎం ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాల నర్సారెడ్డి పాల్గొని మాట్లాడుతూ సామాన్యులపై మోడీ ప్రభుత్వం ధరల పెంపుతో ఎనలేని భారం మోపుతుందని, దేశవ్యాప్తంగా నిరుపేద ప్రజలు నిత్యావసర సరుకులు సైతం కొనుక్కోలేని దుస్థితిలో ఉన్నారని ఆరోపించారు. ఉప్పు దగ్గర నుంచి పప్పు, మంచినూనె, ప్రజోపకరమైన నిత్యావసరాలు సామాన్యులు కొనుగోలు చేయలేని పరిస్థితి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని, కార్పోరేట్ శక్తులకు సంపదను దోచిపెడుతుందని మోదీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటివరకు ధరల మోతతో సామాన్యులకు నడ్డి విరిగేలా ఉందన్నారు. ఇప్పటివరకు నాలుగుసార్లు పెట్రో, వంటగ్యాస్ ధరలు పెంచి వినియోగదారులు, సామాన్యుల నెత్తిన గుదిబండలా కేంద్రం తయారైందని మండిపడ్డారు. ఇప్పటికైనా పెంచిన ధరలను తగ్గించాలని, లేకుంటే సీపీఎం ఆధ్వర్యంలో మున్ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజిని, ఎస్కె అబీదా, బయ్యా రాము, గుంటుక కృష్ణ, పాండవుల రామనాథం, కనకం వెంకటేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### చలివేంద్రాల్లో 16 కుండలు వితరణ

**బూర్గంపహాడ్ మే 26 (జనంసాక్షి)**

ఎండతీవ్రతకు ప్రజలు అల్లాడకూడదని... చలివేంద్రాల్లో అవసరమైన 16 కుండలను సీపీఎం కమిటీ సభ్యురాలు ఎస్కె అబీదా మంగళవారం మూడు పంచాయతీల్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాలకు వితరణగా అందజేశారు. తన భర్త అక్బర్ పాషా జ్ఞాపకార్థం నిరుపేదరాలినైనా తనవంతుగా ఏదో సాయం చేయాలని తలంచి ఈ సహాయం అందించానని తెలిపారు. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో సారపాక, తాళ్లగొమ్మూరు, కోయగూడెం పంచాయతీల పరిధిలోని ప్రజలు, బాటసారులకు మంచినీటిని ఉంచేందుకు అవసరమైన కుండలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది అబీదాను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.





## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి

**మధిర, మే 26 (జనంసాక్షి):**

మధిర పట్టణంలోని టిబిఎమ్ మధిర హైస్కూల్ లో జరుగుతున్న పదవ తరగతి రెమెడియల్ సమ్మర్ క్యాంప్ ను జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి మంగళవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి లో ఫెయిల్ అయ్యామనే భావనను తమ మదిలో నుండి తొలగించుకోవాలని, ప్రభుత్వం పదవ తరగతి ఉత్తీర్ణులు కావడానికి మొదటిసారి అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఏప్రిల్ నెలలో పరీక్షలు రాసినప్పుడు ఏడు సబ్జెక్టులు రాసి ఉంటారు, కానీ ప్రస్తుతం ఒకటి లేదా రెండు సబ్జెక్టులు మాత్రమే రాస్తున్నారు కాబట్టి బాగా ఫోకస్ చేసే అత్యధిక మార్కులు సాధించాలని సూచించారు. గతంలో పరీక్షల్లో ఫెయిల్ అయ్యాను అనేటువంటి బాధ, కష్టాన్ని కసిగా మార్చి ఈ పరీక్షలలో ఉత్తీర్ణులై తమ తోటి వారితో కలిసి దర్జాగా ఇంటర్మీడియట్ కు వెళ్లే ఆత్మవిశ్వాసాన్ని కలిగి ఉండాలని, ఒకటి రెండు సబ్జెక్టులు మాత్రమే రాస్తున్నారు కాబట్టి బాగా ఫోకస్ చేసి అత్యధిక మార్కులు సాధించడం ద్వారా తమ స్థాయిని తమ తోటి విద్యార్థులకు చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్ సర్వేపై బీజేపీ కార్యకర్తలకు దిశా నిర్దేశం

### బీఎల్ఓ- 2 గా కార్యకర్తలు పనిచేయాలని



**నేరేడుచర్ల మే 26( జనంసాక్షి)**

మున్సిపాలిటీ పరిధిలోని 05వ వార్డు నరసయ్య గూడెంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి ఆధ్వర్యం లో "సర్‌సర్వే" పై కార్యకర్తలకు దిశా నిర్దేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రతి బూత్ పరిధిలో బీఎల్ఓ-2 గా ఒక పార్టీ కార్యకర్తను నియమిస్తున్నట్లు తెలిపారు. బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ)తో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు, మార్పులు, చేర్పులు, తొలగింపుల పై సర్వే నిర్వహించడం లో బీఎల్ఓ-2లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, జిల్లా ట్రెజరర్ తాళ్ల నరేందర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, గంధం శావయ్య, కార్యదర్శి కాంపల్లి నారాయణరెడ్డి, తాటికొండ పరమేశ్వర్ రెడ్డి, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, లక్ష్మీనారాయణ, సురేష్, దేవిరెడ్డి నాగిరెడ్డి, కాల్వ సైదులు, బుస్సా విమల, చేపూరి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను 5 రోజులలో పూర్తి చేస్తాం

### గోదాములో ధాన్యపు బస్తాల పరిశీలన

**భూముల రీ సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి : ఆర్డీవో వేణుమాధవరావు**

**నూతనకల్ మే 26(జనంసాక్షి)**



మండల కేంద్రంలోని రైతు గిడ్డంగుల గోదామును ఆర్డీవో వేణుమాధవరావు సందర్శించారు మంగళవారం వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలతో గోదామును, ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు 5 రోజులలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయుటకు మండల అధికారులందరూ సమన్వయం తో పనిచేయాలని ఆదేశించారు వర్ష సూచన ఉన్నందున ఆరుగాలం కష్టపడి పండించిన రైతుకు నష్టం కలగకుండా చూసే బాధ్యత మనందరి మీద ఉందని యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని వారన్నారు సాదా బైనామ భూభారతి గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేసి పంపించాలని తహసిల్దార్ శ్రీనివాస రావును ఆదేశించారు మండలంలోని 9 రెవిన్యూ గ్రామాల భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి శ్రీనివాసరావు, రెవిన్యూ సిబ్బంది, సర్వేయర్లు రైతులు పాల్గొన్నారు.